నేటి దినపత్రిక
సూర్య
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
శనివారం30 డిసెంబర్ 2023 పేజీలు 8


# ప్రజలకు సుపాలన అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకుంటే చంద్రబాబు, లోకేష్ పవన్ పై కూడా సోమిరెడ్డి కేసు పెడతాడు

-ఆరోపణలు చేయడం ప్యాకేజీ

- దండుకోవడం సోమిరెడ్డి పని

... వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి





**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)** ప్రజలకు సుపాలన అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సచివాలయం నుండి జిల్లా కార్యాలయాల వరకు అన్నీ శాఖలకు శాశ్వతంగా ప్రభుత్వ భవనాలు నిర్మిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.నెల్లూరు నగరంలో 6 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (నుడా) కార్యాలయ నూతన భవనాన్ని శుక్రవారం మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, నగర మేయర్ పోట్లూరి స్రవంతి, డిప్యూటీ మేయర్ పి. రూప్ కుమార్, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకా నాథ్ లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, నెల్లూరు నగరంతో పాటు 8 నియోజక వర్గాల పరిధిలో సేవలందిస్తున్న నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటి కార్యాలయాన్ని 6 కోట్ల రూపాయల వ్యయంతో 40 సెంట్ల స్థలంలో 30 వేల చరపు అడుగుల్లో నూతన భవనాన్నినిర్మించడం ఎంతో సంతోషదాయకమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందించేందుకు గ్రామ సచివాలయం నుండి జిల్లా కార్యాలయాల వరకు అన్నీ శాఖలకు శాశ్వతంగా అన్నీ మౌలిక వసతులతో ప్రభుత్వ భవనాలు నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అద్దె భవనంలో విధులు నిర్వర్తిస్తున్న నుడా కార్యాలయానికి శాశ్వత ప్రాతిపదికన ప్రభుత్వ భవన్నాన్ని నిర్మించేలా కృషి చేసినయూ నుడా చైర్మన్ ముక్కాల ద్వారక నాథ్ ను ఈ సందర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రత్యేకంగా

మిగతా 2లో

## ఉన్నత విద్యకు భరోసాగా జగనన్న విద్యాదీవెన



- కళాశాల ఫీజులు విద్యార్థుల తల్లుల ఖాతాలకు జమ

- జిల్లాలో 40740 మంది విద్యార్థులకు రూ. 30.45 కోట్లు విడుదల

- జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్

**నెల్లూరు, కలెక్టరేట్ ( మేజర్ న్యూస్)** విద్యార్థులకు ఉన్నత విద్యపై భరోసా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా జిల్లాలో 40740 మంది విద్యార్థులకు రూ. 30.45 కోట్లు నిధులను నేరుగా విద్యార్థుల

మిగతా 2లో

## బంకుల్లో ఆయిల్ నొక్కేస్తున్నారు

- వెలుగుచూసిన భారీ మోసం

- పట్టని అధికారులు



**గూడూరు, మేజర్‌న్యూస్** అధికారుల నిర్లక్ష్యంతో పెట్రోల్ బంకుల మోసాలతో వినియోగదారులు తీవ్రంగా మోసపోతున్న సంఘటనలు వెలుగు చూస్తున్నాయి. ఆయిల్ తక్కువ వచ్చి, మీటర్ మాత్రం

మిగతా 2లో

## విరోధులకి కూడా మంచి చేయడమే నా స్వభావం- ఎంపీ ఆదాల



- ప్రజాసమస్యలు పరిష్కారం, ప్రజలకు మంచి చేయడమే తెలుసు

-నారాయణరెడ్డిపేటలో కమ్యూనిటీ హాలు ప్రారంభం

-శ్రీ సీతారామాంజనేయస్వామి దేవస్థానంలో రాజగోపురం, శిఖరకలశ ప్రతిష్టలను ప్రారంభించిన ఎంపీ

**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్....**నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని 1వ డివిజన్ నారాయణరెడ్డిపేటలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో గురువారం నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డిదేవస్థానం అర్చకుల వేదమంత్రోచరణల నడుమ స్వామివారి రాజగోపురం, శిఖరకలశప్రతిష్టలను ప్రారంభించారు. అదేవిదంగా నారాయణరెడ్డిపేట గ్రామంలో రూ. 40 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీహాల్ ను ఎంపీ ఆదాల ప్రారంభించారు. అనంతరం నారాయణరెడ్డిపేటలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ భవనంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తనకు ప్రజా సమస్యలను పరిష్కరించడం, ప్రజలకు మంచి చేయడం మాత్రమే తెలుసునని చెప్పారు. విరోధులకైన మంచి చేయడం తప్పా చెడు తలపెట్టడానికి తాను చాలా దూరంగా ఉంటానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు తెలియజేశారు. నారాయణ రెడ్డిపేట గ్రామ అభివృద్ధికి మరో రూ. 15 లక్షల నిధులను వెంటనే మంజూరు చేయడం జరుగుతుందని ఎంపీ ఆదాల స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. నారాయణరెడ్డి పేటలో అద్భుతమైన రీతిలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానమును నిర్మించిన గ్రామ నాయకులను, సహకరించిన గ్రామస్తులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నారని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. నారాయణరెడ్డిపేట గ్రామంతో తనకు చిన్ననాటి నుండి సత్సబంధాలు ఉన్నాయని ఎంపీ ఆదాల తెలిపారు.

ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, కార్పొరేటర్ జానా నాగరాజ్ గౌడ్, పార్టీ సీనియర్ నాయుకులు కోడూరు కమలాకర్ రెడ్డి, వాల్మీకి లక్ష్మీ నరసారెడ్డి, లేబూరు పరమేశ్వరరెడ్డి, ఏయంసీ వైస్ చైర్మన్ ఒట్టూరు సుధాకర్ యాదవ్ వాల్మీకి సుధాకర్ రెడ్డి, నాపా సుబ్బారావు,

మిగతా 2లో

## విరోధులకి కూడా మంచి చేయడమే నా స్వభావం- ఎంపీ ఆదాల

హరి యాదవ్, మౌలాలి, నాగ శ్రీనివాసులు రెడ్డి, కో అప్షన్ సభ్యులు నూనె మల్లిఖర్జున్ యాదవ్, సయ్యద్ మొబినా, జడ్పీటీసీ మల్లు సుధాకర్ రెడ్డి, వైస్సార్సీపీ నాయకులు సీహెచ్ హరిబాబు యాదవ్, వేలూరు శివసునీల్ రెడ్డి, వేలూరు శ్రీధర్ రెడ్డి, ముడియాల రామిరెడ్డి, పొట్లూరు జయవర్ధన్, సీహెచ్ సూరిబాబు, కొండేటి నరసింహరావు, మైపాడు అల్లాబక్షు, వై. శ్రీనివాలురెడ్డి, పఠాన్ అస్లాం, నారాయణ రెడ్డిపేట గ్రామ వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బంకుల్లో ఆయిల్ నొక్కేస్తున్నారు

కరెక్ట్‌గా చూపించే విధంగా చిప్స్ అమర్చిన బంక్‌లతోపాటు కల్తీ ఆయిల్ విక్రయాలు జోరుగా సాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జాతీయ రహదారిపై ఉన్న పెట్రోల్ పంపుల్లో సాగుతున్న అవకతవకలకు తోడు గ్రామీణ ప్రాంతంలోనూ వెలుగు చూస్తున్నాయి. డీజల్, పెట్రోల్‌లో ఇతర ఆయిల్‌లు (కిరోసిన్) కలిపి విక్రయాలు సాగుతున్నట్లు తెల్సింది. ఇది చాలదన్నట్లు డీజల్‌లో నీళ్లు కలసి వస్తున్నట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత సీజన్‌లో వ్యవసాయ పనులకు రైతులు నిత్యం డీజల్ కొనుగోళ్లు ఎక్కువగా చేస్తుంటారు. రెండు రోజుల క్రితం చిల్లకూరు మండలం అంకులపాటూరు వద్ద ఉన్నపెట్రోల్ పంపులో డీజల్ కొనుగోలు చేసిన రైతులు నీళ్లు కలిసి ఉండడం గమనించిఆందోళనకు గురైనారు. నీళ్లు కలసిన డీజల్‌ను వామనాల్లో ఉపయోగించడం వలన ట్రాక్టర్లు, ఇంజన్లు ఇతర వాహనాల్లో ఇబ్బందులు తలెత్తున్నట్లు వాపోతున్నారు. దీనిపై బంకు యజమానులను అడిగినా సరైన సమాదానం లేదని వాపోతున్నారు. ఇప్పటికే ప్రత్యేక చిప్‌ల ద్వారా జనాలని మోసం చేస్తూ ఎలక్ట్రానిక్ చిప్‌లతో కొలతల్లో గండి కొడుతున్నా పట్టించుకునే నాధుడు కరువైనారన్న ఆరోపణలు వస్తున్నాయి. తూనికలు కొలతల శాఖ, క్వాలిటీ కంట్రోల్ విభాగాలు ఉన్నా తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహిస్తూ జేబులు నింపుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. చిప్‌తో లీటర్‌కు రూపాయల్లో గండి కొడుతూ వాహనదారులను బంక్ యజమాని నిలువు దోపిడీ చేస్తున్నాడు. అక్కడక్కడా దాడులు చేయడం పట్టుకున్నట్లు కేసులు పెడుతూ నామామాత్రపు చర్యలతో కాలయాపన చేస్తున్నారు. తూనికలు కొలతలు, పౌరసరఫరాల శాఖ, పెట్రోల్ కంపెనీల ప్రతినిధులు బంకుల్లో సాగుతున్న అక్రమాలపై తగు చర్యలు తీసుకుని వినియోగదారులను రక్షించాల్సి ఉంది.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందిన అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో గాయపడిన వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని పునబాక కొత్త హరిజన వాడ నందు చోటు చేసుకుంది.స్థానిక ఎస్సై కె శ్రీకాంత్ వివరాలు మేరకు మండలంలోని పునబాక గ్రామానికి చెందిన వైపూరి శంకరయ్య డిసెంబర్ 16 వ తేదీన పునాబాక మామిడి తోట వద్ద ఎదురెదురుగా వస్తున్న రెండు బైక్ లు ఢీ కొన్నాయి.ఈ ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన వారిని వాళ్ళ బంధువులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.చికిత్స తీసుకున్న ఆనంతరం విశ్రాంతి సమయంలో పునబాక స్వగ్రామం వద్ద వైపూరి శంకరాయ్య శుక్రవారం మృతి చెందాడు.సమాచారం అందుకున్న ఎస్సై పునబాక కు చేరుకొని మృతదేహాన్ని పరశీలించారు.పోస్ట్ మర్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్ట్ మర్టం అనంతరం మృత దేహాన్ని బందువులకు అప్పగించి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మూడు చోరీ కేసులు కొట్టి వేత

## పలువురి ప్రశంసలు అందుకున్న క్రిమినల్ డిఫెన్స్ లాయర్ విప్పరపల్లి సాయిరాం.




**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** శ్రీకాళహస్తి ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్ పరిది లో మాస్ బార్ ప్రక్కన ఉన్న ప్రొవిజన్ స్టోర్సు షట్టర్ పగలు కొట్టి దొంగతనం చేసారని మరియు స్కిట్ బ్రాంచ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కి సంబందించిన ఏటీఎం నందు దొంగతనం చేసారన్న అరోపణ ల తో 1 రంగరాజు హరి మరియు హరి వలన్గన్ 2 Jerripot జెర్రిపోతు నాగరాజు 3 . శేఖర్ శివరజ్ మరియు 4 మీర్జావలి అను వారిని అరెస్ట్ చేసి, వారిపై sections 457,380,379 ఖఅస ూవవ్ఙఅశీఅ 411 IPC క్రింద క్రిమినల్ కేసులు రిజిస్ట్రర్డు చేసి జైలు పంపిన కేసు లు (1) CC No.372/2023 మరియు (2) CC no. 373/2023. లలో ప్రధాన అదనపు జూడిషియల్ మేజిస్ట్రేట్ ,శ్రీకాళహస్తి కోర్టు వారు, ప్రాసిక్యూషన్ వారి తరుపున హాజరు పరిచిన సాక్షులను విచారించిన పిదప, పాసిక్యూషన్ వారి తరుపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ జయ శెఖర్ .. ... ముద్దాయులు తరుపున ప్రముఖ క్రిమినల్ డిఫెన్స్ లాయర్ శ్రీ విప్పరపల్లి సాయిరాం వారు వినిపించిన వాదోపవాదాలను మరియు వారు దాఖలు చేసిన సాక్షాదారాలను పరిశీలించిన మీదట ఆడిషినల్ జూడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కొర్టు, న్యాయమూర్తి శ్రీమతి జె.క్రిష్ణ ప్రియ , క్రిమినల్ డిఫెన్స్ లాయర్ విప్పరపల్లి సాయిరాం వారి వాదనలు తో ఏకీభవించి సదరు పై రెండు కేసులలోని ముద్దాయు లను నిర్దోషు లు గా తీర్మానిస్తూ తేది. 29 /12/2023 న సదరు పై రెండు కేసు ను కొట్టి వేస్తూ తీర్పు ఇవ్వడమైనది. అంతేకాకుడా శ్రీకాళహస్తి ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్ పరిది లో శ్రీ కాళహస్తి రైల్వే స్టేషన్ వద్ద గంజాయి ప్యాకేట్ లతో పట్టు పడ్డారన్న నేరారోపణ తో వారిని అరెస్ట్ చేసి, వారిపై ఎన్ డి పి ఎస్ చట్టం సెక్షన్ 8C)R/W20(A) క్రింద కేసు నమోదు చేసి జైలు పంపిన కేసు CC No%.551/2023 లో ప్రధాన అదనపు జూడిషియల్ మేజిస్ట్రేట్ ,శ్రీకాళహస్తి కోర్టు వారు, ప్రాసిక్యూషన్ వారి తరుపున హాజరు పరిచిన సాక్షులను విచారించిన పిదప, పాసిక్యూషన్ వారి తరుపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ జయ శెఖర్ .. ... ముద్దాయులు తరుపున ప్రముఖ క్రిమినల్ డిఫెన్స్ లాయర్ శ్రీ విప్పరపల్లి సాయిరాం వారు వినిపించిన వాదోపవాదాలను పరిశీలించిన మీదట ఆడిషినల్ జూడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కొర్టు, న్యాయమూర్తి శ్రీమతి Jక్రిష్ణ ప్రియ క్రిమినల్ డిఫెన్స్ లాయర్ విప్పరపల్లి సాయిరాం వారి వాదనలు తో ఏకీభవించి సదరు కేసులలో ముద్దాయి లను నిర్దోషు లు గా తీర్మానిస్తూ తేది. 26 /12/2023 న కేసు ను కొట్టి వేస్తూ తీర్పు ఇవ్వడమైనది. ఈ మూడు కేసులు ఉచితంగా క్రిమినల్ డిఫెన్స్ లాయర్ విప్పరపల్లి సాయిరాం వాదించి వీరికి విముక్తి కలిగించి నందుకు వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ధన్యవాదాలు తెలియజేశారు. ఎలాంటి నగదు ఆశించకుండా నిర్దోషుల కోసం తన శాయశక్తుల వాదనలు వినిపించి అనేక కేసులలో నిర్దోషుల కోసం కోర్టు ఆవరణలో గళం ఇప్పుతున్న సాయిరాం అడ్వకేట్ కి పలువురు అభినందనలు తెలియజేశారు.

## ప్రజలకు సుపాలన అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

అభినందించారు. తనకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోతే టిడిపి అధినేత చంద్రబాబు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్ పై కూడా సోమిరెడ్డి కేసు పెడతాడని మంత్రి వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఆరోపణలు చేయడం ప్యాకేజీలు దండుకోవడం సోమిరెడ్డికి పనిగా మారిందని విమర్శించారు. సైదాపురం మైనింగ్ పై గొంతు చించుకున్న సోమిరెడ్డి ప్యాకేజీ అందగానే నేడు నోరు మూసుకున్నాడని ఆరోపించారు. పొదలకూరు మైనింగ్ యాజమాన్యంతో టన్నుకు 2000 ఇవ్వాలని డిమాండ్ చేసి ఇవ్వలేదని ఆందోళన చేస్తున్నారని విమర్శించారు.నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధిలో నుడా కీలక పాత్ర పోషిస్తున్నదని, 6 కోట్ల వ్యయంతో నుడా కు నూతన భవన నిర్మాణం చేపట్టడం అభినందనీయమన్నారు. నుడా చైర్మన్ ముక్కాల ద్వారక నాథ్ మాట్లాడుతూ, సంక్షేమ, అభివృద్ధి పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి స్ఫూర్తితో 6 కోట్ల రూపాయల వ్యయంతో నుడా నూతన భవన నిర్మాణాన్ని చేపట్టి ఈ రోజు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ రంగారెడ్డి, నెల్లూరు ఏఎంసి ఛైర్మన్ కోటేశ్వర రెడ్డి, నుడా విసి బాపి రెడ్డి, నగరానికి చెందిన పలువురు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఉన్నత విద్యకు భరోసాగా జగనన్న విద్యాదీవెన

తల్లుల ఖాతాలకు జమ చేసినట్లు జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం నుంచి జగనన్న విద్యాదీవేన నిధులను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి తల్లుల ఖాతాలకు జమ చేశారు. నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణం నుంచి జాయింట్ కలెక్టర్, అధికారులు, విద్యార్థులు వర్చువల్ గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలు ఆర్థిక కష్టాలతో తమ పిల్లలను ఉన్నత విద్య చదివించడానికి ఇబ్బందులు పడుతున్న తరుణంలో వారు కళాశాలలకు చెల్లించాల్సిన ఫీజు మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించేలా ప్రవేశపెట్టిన జగనన్న విద్యా దీవెన పథకం విద్యార్థులకు ఓ వరంలా మారిందన్నారు. పదో తరగతి వరకే చదివి ఆపేసే గ్రామీణ విద్యార్థుల తో పాటు, పట్టణ ప్రాంతాల్లోని మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఫీజులు చెల్లించే ఇబ్బందులు తప్పాయన్నారు. డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్ వంటి ఉన్నత విద్య అభ్యసిస్తోన్న విద్యార్థులకు సంబంధించిన ఫీజు బకాయిలను విడతల వారీగా ప్రభుత్వమే విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాలకు జమ చేయడం తో, వారు ఆ డబ్బును కళాశాలలకు చెల్లించి ఫీజుల ఆర్థికభారం నుంచి ఊరట పొందేలా జగనన్న విద్యా దీవెన పథకం వారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. జగనన్న విద్యాదీవెనతో ప్రతి విద్యార్థికి ఉన్నత విద్య చదివే అవకాశం కలిగి, బంగారు భవిష్యత్తుకు మార్గం సుగమమైందన్నారు. విద్యార్థులు ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సోషల్, బీసీ, మైనారిటీ, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు రమేష్, వెంకటయ్య, నిర్మలాదేవి, పరిమళ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**లబ్ధిదారుల అభిప్రాయాలు**

**మా కుటుంబం చాలా ఆనందంగా వుంది**

**– పల్లాల ప్రసన్న, జగన్స్ కాలేజి, నెల్లూరు.**

– మాది మధ్య తరగతి కుటుంబం. మా నాన్న రైతు. నేను జగన్స్ డిగ్రీ కళాశాలలో బి ఎస్సీ డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాను. జగనన్న సీఎం అయిన తరువాత మాకు ఫీజు కట్టాలి అనే బాధ తప్పింది. ప్రభుత్వం విడతలవారీగా నా అకౌంట్లో జమ చేస్తున్న డబ్బులను కాలేజీకి చెల్లిస్తున్నాను. మా తమ్ముడు, చెల్లికి అమ్మబడి, నాన్న కు రైతు భరోసా, అమ్మకు పొదుపు రుణమాఫీ పథకాలు అందాయి. మాకు అన్ని విధాల మంచి చేస్తున్న జగనన్నకు చాలా థాంక్స్.

**మంచి ఉద్యోగం సాధిస్తా...**

**– మహమ్మద్ అలీ, డిగ్రీ ఫైనల్ ఇయర్, వివేకానంద డిగ్రీ కళాశాల నెల్లూరు**

నేను వివేకానంద కళాశాలలో బిసిఏ డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుచున్నాను. మా తమ్ముడు కూడా డిగ్రీ చదువుతున్నాడు. మా నాన్న డ్రైవర్. మేము మా కాలేజీ ఫీజులకు మా నాన్నకి ఇబ్బంది లేకుండా జగన్ సార్ ఇస్తున్న డబ్బులతో ఫీజులు చెల్లిస్తున్నాము. మాలాంటి వారికి జగనన్న విద్యా దీవెన పథకం ఎంతో ఉపయోగపడుతుంది. నేను డిగ్రీ పూర్తిచేసి మా కుటుంబ ఆర్థికాభివృద్ధికి ఏదైనా మంచి ఉద్యోగం సాధిస్తాననే నమ్మకంతో చదువుతున్నాను.

## ముున్సిపల్ కార్మికులకు అమలుకునోచుకోని ముఖ్యమంత్రి హామీలు 4వరోజు కొనసాగుతున్న నిరవధికసమ్మె



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** మున్సిపల్ కార్మికులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలు, పాలనాపగ్గాలు చేబట్టాక మరిచారని, ఏమాత్రం అమలుకునోచుకోలేదని, ఎన్నిదపాలు విన్నవించినా, ఆందోళనలకు దిగినా స్పందించనందున అనివార్యమై నిరవధిక సమ్మెకు తమ యూనియన్ అధిస్టానం నిర్ణయించిందని సిఐటియు అనుబంధ మున్సిపల్ కార్మికుల సంఘం కార్యదర్శి జి.నాగేంద్ర, సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజులు పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులోభాగంగా మంగళవారం వారు విధులకు హాజరుకాకుండా నిరవధిక సమ్మె చేస్తూ ఆత్మకూరులోని మున్సిపల్ కార్యాలయంలో ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వారి సమ్మె శు క్రవారానికి 4వరోజుకు చేరుకొని కొనసాగుతుంది. ఈ సందర్భంగా సిపిఎం, మున్సిపల్ కార్మికసంఘ నాయకులు మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు పాదయాత్ర నిర్వహించిన జగన్మోహన్‌రెడ్డి తాను అధికారంలోకి వచ్చిన వెంటనే మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తానని, సమానపనికిసమానవేతనం ఇస్తామని హామీ ఇవ్వగా ఈనాటికీ అమలుకు నోచుకోలేదన్నారు. తాము ప్రభుత్వ ఉద్యోగులమంటూ తమ కుటుంబాల్లో సంక్షేమపథకాలు వర్తింపజేయడం లేదని ఆవేదనతో తెలిపారు. కరోనా సమయంలో కార్మికులు పలువురు మృతిచెందగా ఒక్కో కుటుంబానికి 10లక్షల రూపాయల ఆర్థికసాయమందిస్తామన్నారని, ఈనాటివరకు 10పైసలు కూడా చెల్లించలేదని, కనీసవేతనాలివ్వనందున చాలీచాలని వేతనాలతో నానా అవస్థలు పడుతుండగా పారిశుధ్యకార్మిలకు వేతనం 18వేలుగా పెంచారని, ఇతర విభాగాల్లోని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఈపెంపు వర్తించేదిలేదన్నారని, తమఅవస్థలు పట్టవా అని ప్రశ్నించారు. కార్మికులపట్ల ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందున తమ యూనియన్ రాష్ట్రకమిటీ పిలుపుమేరకు నిరవధిక సమ్మె అనివార్యమైందని నాగేంద్ర పేర్కొన్నారు. . ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు గౌరవాధ్యక్షుడు రూబిన్, అధ్యక్షుడు ఎస్.డి.రిజ్వాన్, కోశాధికారి యు.గురవయ్య, ఎం.భాస్కర్, దేవరపాటి చిన్నబాబు, జి.శ్రీను, ఎం.కమలమ్మ, పి.ధనమ్మ,పలువురు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### భూయాజమాన్యపుహక్కుల చట్టం ప్రజలపాలిటశాపం-నేటి ధర్నాకు తరలిరావాలి

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:**ప్రభుత్వం విడుదల చేసిన భూయాజమా న్యపుహక్కుచట్టరా2022 ప్రజలపాలిట శాపంగా పరిణమించనుందని, ఈ చట్టాన్ని రద్దుచేయాలని కోరుతూ సంయుక్తకిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో శనివారం పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించతలపెట్టామని మోర్చా ప్రతినిధులు పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ బస్టాండు నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తామని, ఆర్డీవోకు వినతిపత్రం సమర్పిస్తామని వారు తెలిపారు. ఈ దుర్మార్గపు చట్టం వలన ప్రజల ఆస్థులు, పొలాల యాజమాన్యపు హక్కులు ప్రశ్నార్థకమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ చట్టాన్ని రద్దుచేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు జరుగుతున్న పరిస్థితుల్లో ఆత్మకూరులో కూడా ఈనెల30వతేదీ శనివారం చట్టానికి వ్యతిరేకంగా నిరసన ర్యాలీ నిర్వహించనున్నామని, ఈర్యాలీలో పెద్దఎత్తున రైతులు, ప్రజలు, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొనాలని సంయుక్తకిసాన్ మోర్చా ప్రతినిధులు, న్యాయవాదులసంఘం ప్రతినిధులు వారు పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యే మేకపాటి పై అసత్య ఆరోపణలు మానుకో...



వైసిపి నాయకులు. పిట్టు పట్టాభిరామిరెడ్డి..

**సంగం. మేజర్ న్యూస్.** ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రం రెడ్డి పై రేణుక రెడ్డి అనే వ్యక్తి అసత్య ఆరోపణలు చేయడం సరికాదని వైసిపి నాయకులు పెట్టు పట్టాభిరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా
సంగం ఎంపిపి కార్యాలయం లో వైసీపీ నాయకులు పిట్టు పట్టాభిరామి రెడ్డి వైసీపీ నాయకులతో కలిసి మీడియా సమావేశంనిర్వహించారు తమ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పై రేణుకా రెడ్డి అనే వ్యక్తి అసత్య ఆరోపణలు చేయడం సరికాదనిమండిపడ్డారు.ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పక్కా ప్రణాళిక తో ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు.సోమశిల ఉత్తర దక్షిణ కాలువ రైతాంగానికి మేకపాటి కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.సోమశిల సోమేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి సొంత నిధులు 50 లక్షల రూపాయల ఇచ్చారని తెలిపారు.ఇలాంటి తమ ఎమ్మెల్యే పై మరోసారి అసత్య ఆరోపణలు మానుకోపోతే సరైన రీతిలో బుద్ధి చెప్తామని హెచ్చరించారు. .ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ శంకర్ రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు కె.రఘునాథ్ రెడ్డి, పి ఏ సి ఎస్ చైర్మన్ శివకుమార్ రెడ్డి,సర్పంచ్ ల సంఘం నాయకులు చందన్ కుమార్,ఫణి కుమార్ రెడ్డి,యువజన విభాగం అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## పేదలను ఆదరించేందుకు ముందుకు రావాలి



మినిస్ట్రీ చైర్ పర్సన్ డాక్టర్ గ్లోరీ

**మర్రిపాడు మేజర్ న్యూస్:** పేదలను ఆదరించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఒమేగా ప్రేయర్ మినిస్ట్రీ చైర్పర్సన్ డాక్టర్ గ్లోరీ అన్నారు. ఈ సందర్భంగా ఆమె శుక్రవారం మర్రిపాడు మండలం, కదిరినాయుడుపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ క్రిస్మస్ కొత్త సంవత్సర సందర్భంగా పేదలకు నూతన వస్త్రాలను అందించేందుకు తమ సంస్థ నిర్ణయించిందని ఆమె అన్నారు.పండగ సందర్భంగా ప్రతి ఒక్కరిని ఆదరించేందుకు దాతలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పండగ అనేది ప్రతి ఒక్కరి ఇంట్లో జరగాలని ఆమె కోరారు . సమాజంలో విద్య వైద్యము ఆహారము ప్రతి ఒక్కరికి అందిన రోజే నిజమైన శాంతి అని ఆమె అన్నారు. ఈ సందర్భంగా చీరల పంపిణీతోపాటు ప్రతి ఒక్కరికి కేక్ పండ్లను అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఏ జయప్రకాష్,పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పాస్టర్ గడ్డం హనుక్,సిరి. మనోజ విజయలక్ష్మి. విమల తదితరులు పాల్గొన్నారు.

## కనుపర్తి గిరిజనులకు అందని తుఫాన్ నష్టపరిహారం



**పొదలకూరు మేజర్ న్యూస్..** మండలంలోని కనుపర్తి గ్రామంలోని 41 మంది గిరిజన కుటుంబాలకు తుఫాన్ నష్టపరిహారం సక్రమంగా అందలేదని గిరిజనులు, టీడీపీ మండల నాయకులు అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలోని తహసీల్దారు వీర వసంతరావుకు తమగోడును తెలిపారు. తమలోని కొందరికి కేవలం 25 కేజీల బియ్యం అందించారని, నగదు ఎవరికి ఇవ్వలేదని,మరి కొందరికి బియ్యం కూడా ఇవ్వలేదన్నారు.దీనిపై స్పందించిన తహసిల్దార్ వారికి నష్టపరిహారం అందేలా చూస్తామన్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు తలచీరు మస్తాన్ బాబు, పట్టణ అధ్యక్షులు బొద్దులూరి మల్లికార్జున్ నాయుడు, కనుపర్తి గ్రామ నేత పసుపులేటి.మోహన్ రావు మాట్లాడుతూ మండలంలో మిచాంగ్ తుఫాన్ నష్టాన్ని అరకొర పంపిణీ చేసి అధికార పార్టీ నేతలు చేతులు దులుపుకున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు తుఫాను నష్టపరిహారాన్ని పార్టీలకు అతీతంగా అందించామని ఈ ప్రభుత్వం మాత్రం కేవలం ఎస్టిలకే నష్టపరిహారం అందించామని చెప్పున్నారన్నారు.దీనిలో కూడా క్షేత్రస్థాయిలో పరిశీలిసదతే ఆ ఎస్టీలకు కూడా తుఫాన్ నష్టపరిహారం సక్రమంగా అందలేదన్న అనడానికి కనుపర్తి గిరిజన కాలనీ ఉదాహరణగా చెప్పవచ్చు అన్నారు. వీరికి చెందాల్సిన పరిహారం ఎవరు భుజించారో తెలుపాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని, చిత్త శుద్ధితో నష్టపరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు.

## భీమవరంలో మరొక మృతదేహం లభ్యం

### ఉలిక్కి పడుతున్న గ్రామస్తులు

### నిజ నిర్ధారణలో పోలీసు రెవెన్యూ అధికారులు



**మర్రిపాడు మేజర్ న్యూస్:**మర్రిపాడు మండలం భీమవరం లో దాయాదుల గొడవలో నిన్న జరిగిన ఘర్షణ నేపథ్యంలో ట్రాక్టర్ తొక్కించడంతో ఒకరు మృతి చెందిన సంఘటన తెలిసిందే.. విచారణలో మరో ఒకరు కూడా బురదలో కూరుకుపోయినట్లు విషయం బయటకు తెలియ వచ్చింది...మర్రిపాడు మండలం భీమవరం వడ్డీ పాలెం లో... దాయాదుల మధ్య జరిగిన గొడవల్లో మందా రామరత్నారెడ్డి ట్రాక్టర్ కేజీ వీల్స్ కింద నలిగిపోయిన విషయం తెలిసిందే.నిందితుడు రఘురామిరెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా... సంఘటనా స్థలంలోని మూలి శ్రీనివాసులు రెడ్డి (47) బుదదలో కోరుకుపోయాడని పోలీసులకు చెప్పినట్లు సమాచారం. దీంతో సంఘటన స్థలంలో పోలీసులు విచారించగా మరో మృతదేహం కూడా లభ్యమైంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### పది కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాన్ని కాపాడండి.

### టిడిపి పట్టణ అధ్యక్షుడు

### కందల కృష్ణారెడ్డి డిమాండ్.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):** సుమారు పది కోట్ల పైగా విలువ గలిగిన ప్రభుత్వ భూమిని ఒక ప్రైవేటు వ్యక్తికి ధారాధత్వం చేయాలనే సంకల్పంతో అధికారులు శుక్రవారం ఆ భూమి దగ్గర వ్యాపారాలు నిర్వహించుకుంటున్న సంచార జాతుల వారిని బలవంతంగా ఖాళీ చేయించారని నాయుడుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కందల కృష్ణారెడ్డి తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం తెల్లవారుజామున పరిసర పట్టణాల నుంచి సుమారు 400 మంది పోలీసులను సమీకరించి నిస్సహాయులైన సంచార జాతుల వారిని సుప్రీంకోర్టు తీర్పు సాగుతూ ఖాళీ చేయించారని ఆయన విమర్శిస్తూ తాము కూడా సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని కోరుకుంటున్నామని సుప్రీంకోర్టు తీర్పులో ఆ ప్రైవేటు వ్యక్తి స్థలానికి దారి మాత్రం చూపమని ఉందని అంతేగాని అక్కడ ఉన్న ప్రభుత్వ భూమిని ఆయన కట్టబెట్టమని లేదని ఆయన పేర్కొన్నారు. పాత బస్టాండ్ వద్ద వ్యాపారాలు నిర్వహించుకుంటూ నివాసముంటున్న సంచార జాతుల వారు తెలియజేసిన పార్టీ సానుభూతిపరులనే అక్కసుతో స్థానిక శాసనసభ్యులు ప్రైవేటు వ్యక్తులతో కుమ్మక్కయి సంచార జాతుల వారికి అన్యాయం చేస్తున్నారని తమ పార్టీ పరంగా న్యాయపోరాటం చేస్తామని కందల కృష్ణారెడ్డి హెచ్చరించారు. గతంలో దుకాణ సముదాయాన్ని ఏర్పాటు చేసి సంచార జాతుల వారికే కేటాయిస్తామని హామీలు ఇచ్చిన నాయకులు అధికారులు ఇప్పుడు ఏమయ్యారని ఆయన ప్రశ్నించారు.

### కరటంపాడుకు చేరిన

### అయోధ్యశ్రీరాముని అక్షింతలు -ఘనస్వాగతం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** అయోధ్యలోని శ్రీరాముని అక్షింతలు శుక్రవారం ఆత్మకూరు మండలం కరటంపాడుకు చేరాయి. ఈ అక్షింతలతో వచ్చిన సమూహానికి పలువురు మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. జనవరి22వతేదీన ఆయోధ్యలో ప్రతిష్టకానున్న హిందువుల చిరకాలకోరిక అయోధ్య శ్రీరామ మందిరంనుండి అక్షింతలు పూజలనంతరం దేశంలోని అన్ని ప్రాంతాలకు పంపుతుండగా ఈక్రమంలో కరటంపాడుకు కూడా చేరుకున్నాయి. గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికి ఆంజనేయస్వామి విగ్రహం నుండి శ్రీరామాలయం వరకు రామకీర్తనలతో జైశ్రీరామ్ నినాదాలతో ఊరేగింపు జరిపి అక్షింతలను రామాలయంకు చేర్చారు. ఈ అక్షింతలను పరిసర గ్రామాలవారు వచ్చి తీసుకెళ్ళారు. జనవరి1నుండి15వతేదీ వరకు గ్రామాల్లోని ఇంటింటికి అక్షింతలను అందజేయనున్నారు. అయోధ్యతీర్థట్రస్ట్ సభ్యులు, గ్రామస్థులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రయివేట్ వ్యక్తులకు లబ్ధి చేకూర్చేందుకే ఆక్రమణల తొలగింపు.

### ప్రైవేట్ ఆస్తులపై ఉన్న శ్రద్ధ ప్రభుత్వ ఆస్తులపై ఎందుకు లేదు?

### అధికారులకు 786 రఫీ సూటి ప్రశ్న.

**నాయుడుపేట (మేజర్ న్యూస్):** సుప్రీం కోర్ట్ ఆదేశాలకు వక్ర భాష్యం చెబుతూ సంచార జాతులవారిని(నక్కలవారిని) బలవంతంగా ఖాళీ చేయించడం దురదృష్టకరమని, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ ఆవేదన వెలబుచ్చారు. శుక్రవారం తెల్లవారుజాము నుంచే సుమారు 400 మంది పోలీసు బందోబస్తుతో నాయుడుపేట పాత బస్టాండ్ వద్ద ఉన్న షికారిల దుకాణాలను తొలగించిన సందర్భంగా తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో 786 రఫీ మాట్లాడుతూ సుప్రీంకోర్టు విడుదల చేసిన ఉత్తర్వులు ప్రకారం ఒక ప్రైవేటు వ్యక్తికి సంబంధించిన స్థలానికి దారి మాత్రమే ఏర్పాటు చేయమని స్పష్టంగా ఉందన్నారు.అంతేకానీ కోట్ల విలువ చేసే ఆ మొత్తం స్థలాన్ని ఆయన చేతిలో పెట్టమని ఎక్కడా సూచించలేదన్నారు. గత 40సంవత్సరాల నుండి ఆ ప్రభుత్వ స్థలానికి సంచార జాతుల వారే కాపలాదారులుగా ఉన్నారని, అనగా ప్రత్యక్షంగానో పరోక్షంగానో వారు ప్రభుత్వ భూమిని కాపాడుతూ వచ్చారని పేర్కొన్నారు.ఇప్పుడు ఆ స్థలం మొత్తాన్ని ఓ ప్రైవేటు వ్యక్తి చేతిలో



పెట్టడం కోసం ఈ సందర్భంగా మొత్తం నడిపారని విమర్శించారు. ఆ 30 అంకణాల స్థలంలో 10 అడుగులు గాని లేదా 14 అడుగులు గాని రోడ్డు వేసి దారి చూపించి మిగిలిన స్థలంలో దుకాణ సముదాయం ఏర్పాటు చేస్తే మున్సిపాలిటీకి ఆదాయం చేకూరుతుందని ఆయన హితవు పలికారు.
సుమారు 15 కోట్ల విలువ చేసే స్థలాన్ని.. ఆ ప్రైవేటు వ్యక్తికి ధారా దత్తం చేస్తున్నారా? లేక ఆ వ్యక్తులకు ఊడిగం చేస్తున్నారా ?అంటూ సూటిగా ప్రశ్నించారు.

# అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలపట్ల నిర్లక్ష్యం విచారకరం





### -ఉద్యమాలను అణచివేయడం దుర్మార్గం

### -18వరోజుకుచేరుకొని కొనసాగుతున్న సమ్మె

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** న్యాయమైన తమ కోర్కెల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం విచారకరమని, ఉద్యమాలను అణచివేసే చర్యలు దుర్మార్గమని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చాలని సిపిఎం, సిఐటియు, అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్ హెల్పర్స్ యూనియన్ నేతలు తీవ్రస్థాయిలో డిమాండ్‌చేసి ప్రభుత్వ వైఖరిపట్ల ధ్వజమెత్తారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధనకోసం ఈనెల12వతేదీ నుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విధులకు హాజరుకాకుండా ప్రారంభించిన నిరవధిక సమ్మెకు శుక్రవారానికి 18వరోజుకు చేరుకొని కొనసాగుతోంది. ఇందులో భాగంగా వారంతా ఆత్మకూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వవైఖరిపట్ల వారంతా నిరసనతో గళమెత్తి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే ఆమోదించాలని వారు నినదించారు. అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆత్మకూరు ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, సిఐటియు డివిజన్ కార్యదర్శి జి.శివప్రసాద్, పట్టణ సిపిఎం కార్యదర్శి కె.డేవిడ్‌రాజు తదితరులు ప్రసంగించారు. తీవ్ర ఆవేదనలో ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు సమ్మెబాటకు నిర్ణయించుకొని ఈనెల12వతేదీ నుండి విధులకు హాజరుకావడం లేదని, అయినా ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత దారుణమని, సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్ల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి నిర్వహించాలని ఆదేశించడం , ఉద్యమాన్ని అణచివేయబూనడం దుర్మార్గమని వారు తీవ్రంగా విమర్శించారు. తెలంగాణా కన్నా అదనంగా మనరాష్ట్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులకు వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి పట్టించుకోలేదని, సుప్రీమ్‌కోర్టు తీర్పుప్రకారం గ్రాట్యుటి అమలు చేయడం లేదని, పూర్తిసమయం కేటాయించి విధులు నిర్వహిస్తున్నా అంగన్‌వాడీలు కనీసవేతనాలకు నోచుకోవడం లేదని, ఎన్నిదపాలు ఆందోళనలు చేసినా ఏమాత్రం ఫలితమివ్వలేదని, దాంతో అనివార్యమై నిరవధిక సమ్మెకు దిగాల్సివచ్చిందని వారు తెలిపారు. పెరుగుతున్న నిత్యావసరసరుకుల ధరలు, విద్యుత్, ఆర్టీసీ చార్జీలు తదితరాల దృష్ట్యా తమకు కనీసవేతనాలివ్వాలని పదేపదే వారు కోరుతూ న్యాయమైన కోర్కెలను ఆమోదించాలని ప్రాధేయపడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. పూర్తిసమయం కేటాయించి ప్రభుత్వం సూచించిన నియమావళిమేరకు విధులు నిర్వహిస్తున్నా తమకు కనీసవేతనాలిచ్చే అంశం మాత్రం పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. అంగన్‌వాడీలకు తెలంగాణాకన్నా అదనంగా వేతనాలు చెల్లించాలని, రాష్ట్రంలో అంగన్‌వాడీలందరికీ సుప్రీమ్‌కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి అమలుచేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని, మినీసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీవర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50సంవత్సరాలకు పెంచాలని, రాజకీయజోక్యం అరికట్టాలని, ఎఫ్ఆర్ఎస్‌ను రద్దుచేయాలని, అన్ని యాప్‌లను ఒకే యాప్‌గా మార్చాలని, సర్వీసులో ఉంటూ మృతిచెందిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, భీమా అమలుచేయాలని, పెండింగ్‌లో ఉన్న సెంటర్ అద్దెలు, టిఏబిల్లులు తదితర బకాయిలను వెంటనే చెల్లించాలని, వేతనంతోకూడిన మెడికల్‌లీవ్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ వయసు 62సంవత్సరాలకు పెంచాలని, గౌరవవేతనాన్ని సిపిఎంఎస్ నుండి తొలగించాలని, అన్ని సంక్షేమపథకాలు అమలుచేయాలని, లబ్దిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరాచేయాలని, ప్రీస్కూల్‌లను బలోపేతం చేయాలన్న డిమాండ్ల సాధనకోసం అంచెలంచెల పోరాటాన్ని తమ యూనియన్ నిర్ణయించిన అనంతరం సమ్మె చేస్తున్నామని రాధ పేర్కొన్నారు. తమ కోర్కెలను ఆమోదించేంతవరకు నిరవధిక సమ్మెకొనసాగిస్తామని రాధ పేర్కొన్నారు. ఇప్పటికే అంగన్‌వాడీల సమ్మెకు సిపిఎం, తెలుగుదేశం, బిజెపి,జనసేన, కాంగ్రెస్, వివిద ప్రజా, ఉద్యోగ, ఉపాధ్యాయసంఘాలవారు మద్ధతిచ్చారు. కానీ ప్రభుత్వం వారి కోర్కెలు తీర్చనందున ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్నారు. రోజుకొకరకంగా వినూత్న నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టారు లీడర్లు కె.రమణమ్మ, కామేశ్వరి, జమీల, విజయలక్ష్మి, ఎస్. విజయమ్మ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్‌పేట,సంగం,చేజర్ల మండలాలలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ పోలీసు బందోబస్తుమధ్య సంచార జాతుల దుకాణలు తొలగింపు





**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** నాయుడుపేట పట్టణంలో పాత బస్టాండ్ వద్దనుండి ప్రభుత్వ హాస్పిటల్ వరకు సంచారజాతుల వారు రోడ్డుకు ఇరువైపులా దుకాణాలు ఏర్పాటు చేసిన సంగతి విధితమే.కాగా సుప్రీంకోర్టు ఆదేశాలు మేరకుశుక్రవారం ఉదయం 5గం ల నుండి ఈ ప్రాంతంలో భారీ పోలీసు బందోబస్తు మధ్య నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ శ్ వి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దుకాణాలను తొలగించి,సమాచార జాతుల వారిని ఆ ప్రాంతం నుండి ఖాళీ చేయించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నాయుడుపేట డి ఎస్ పి రాజగోపాల్ రెడ్డి పర్యవేక్షణలో నాయుడుపేట పోలీసులే కాకుండా సుళ్ళూరుపేట,గూడూరు, శ్రీహరికోట, శ్రీకాళహస్తి, దొరవారి సత్రం, ఓజిలి, పెళ్ళకూరు, మండలాల పోలీసులు భారీ ఎత్తున ఇక్కడకు చేరుకున్నారు. మున్సిపల్ కమిషనర్ కి సహకరించారు. గతంలో కోర్టు ఆదేశాలతో కలెక్టర్లు ఈ సంచారకులను ఈ ప్రాంతం నుండి తొలగించడానికి ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ కొంతమంది స్వార్థ రాజకీయాల కోసం కోర్టు ఆదేశాలను దిక్కరిస్తూ వారి స్వలాభం కోసం వారికి స్థానం కల్పించే విధంగా ధర్నాలు చేపట్టి వారికి మద్దతు తెలిపారు. వారు యధాస్థితిగా ఆ ప్రాంతాన్ని వదిలి పోకుండా రోడ్డును ఆక్రమించుకొని ప్రజలకు ట్రాఫిక్ సమస్యలకు వీరు తలనొప్పిగా తయారయ్యారని ప్రజలు పలు విమర్శలు ఉన్నప్పటికీ వీరిని ఎవరు ఏమి చేయలేక ఇంతకాలం వీరు ఆ ప్రాంతంలోనే నివాసాలు వ్యాపారాలు చేసుకుంటున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వ అధికారులు మొక్కుముడిగా మోహరించి ఉదయం ఐదు గంటల నుండి గట్టి బందోబస్తు మధ్య మున్సిపల్ సిబ్బంది మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు సహాయముతో ఆ ప్రాంతం నుండి వారిని ఖాళీ చేయించడం జరిగింది. పట్టణంలోని ఎంతోమంది ప్రజలు ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తున్నారు

### లారీ చక్రాల కింద నలిగిన నిండు ప్రాణం

### రాత్రి రెండు గంటల ప్రాంతంలో ఘటన



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా నాయుడుపేట చంద్రబాబు నాయుడు కాలనీకి చెందిన వెంకటేశ్వర్లు అనే వ్యక్తి రాత్రి 2 గంటల ప్రాంతంలో ప్రమాదవశాత్తు ఇదే ప్రాంతానికి చెందిన ఓ లారీ చక్రాల కింద నలిగి ప్రాణం వదిలాడు... చక్రాల కింద పడి శరీరం నుజ్జు నుజ్జు అవ్వడంతో.. ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తుంది... చేరుకున్న నాయుడుపేట పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పంచినామా నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

# సామాజిక న్యాయం అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందించడంలో జగనన్న కు సాటి లేరు







**రాష్ట్ర వ్యవసాశాఖ మంత్రి కాకాణి**

**విలువలు విశ్వసనీయత కలిగిన నాయకుడు.**

**అమ్ముడుపోని ఎమ్మెల్యే సంజీవయ్య.**

**ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులు**

**సంజీవయ్య కే మంత్రి కాకాణి.**

**తిరుపతి జిల్లా తడ మేజర్ న్యూస్ :** సామాజిక న్యాయం చేకూర్చడం లోనూ అభివృద్ధి సంక్షేమ ఫలాలను సమతౌల్యంగా అందించడంలోనూ రాష్ట్ర ప్రభుత్వాధినేత జగనన్న కు సాటి మరొకరు లేరని వైఎస్సార్ కుటుంబసభ్యుడినని చెప్పుకోవడానికి తనకెంతో గర్వంగా ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్దన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం తడ మండల పరిధిలోని కాదలూరు గ్రామం లో ఒక కోటి రూపయలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్, వాటర్ ప్లాంట్.అంగన్వాడీ కేంద్రం భవనాలను ప్రారంభించారు అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార మహెూత్సవానికి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి కాకాణి గోవర్దన్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమం తో పాటు అభివృద్ధి కి మన ముఖ్యమంత్రి పెద్దపీట వేస్తున్నారని అన్నారు . కరోనా కష్టకాలంలో కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గారిది అని కొనియాడారు ఇన్నాళ్లు గ్రామాల్లో సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులు టిడిపి నాయకులకు కనబడలేదని పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించిన ఘనత మన ముఖ్యమంత్రి గారికి చెల్లుతుందని అన్నారు ప్రజల ముంగిటకే ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్న వైయస్సార్ ప్రభుత్వంపై బురద జల్లడమే పనిగా టిడిపి జనసేన కంకణం కట్టుకున్నయని వారి మాటలను ప్రజలు పెడచెవిన పెడుతున్నారని అన్నారు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కూడా వైయస్సార్ పార్టీకే మరలా బ్రహ్మరథం పట్టనున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు . సులూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య విలువలు విశ్వసనీయత కలిగిన నాయకుడని టిడిపి ప్రభుత్వం ఎమ్మెల్యేలను సంతలో కొన్నట్లు కొన్నప్పుడు కూడా అమ్ముడుపోని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాత్రమేనని అన్నారు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సైతం ఎమ్మెల్యే సంజీవయ్య వెంటే ఉన్నారని ముఖ్యమంత్రి ఆశీస్సులు ఎమ్మెల్యే సంజీవయ్యకే ఉందని పేర్కొన్నారు .తడ మార్కెట్ యార్డ్ నూతన పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకార మహెూత్సవం గౌరవ సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి సమక్షంలో అట్టహాసంగా సాగింది. మార్కెట్ యార్డ్ చైర్మెన్ గా పర్వత రెడ్డి కవిత ప్రభాకర్ రెడ్డి , వైస్ చైర్మన్ నాగరాజు రెడ్డి, పాలకవర్గం సభ్యులు వంకాయలపాటి శోభన్ బాబు, రావిళ్ళ ప్రసాద్ నాయుడు, కోట నీరజ, మెల్లకంటి వీరస్వామి, కల్పన రాజశేఖర్, పరంశెట్టి అమరావతి, బట్ట చెంచులక్ష్మి, తొప్పాని చంద్రయ్య, జమల్ల పెంచలమ్మ, తుపాకుల గంగమ్మ, కొత్తూరు ప్రకాష్, మాలెపాటి వెంకట శేషగిరి రావు, రామగిరి నరేష్ కుమార్,సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. మార్కెట్ యార్డ్ వేదికగా పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవయ్య మాట్లాడుతూ రైతు సమస్యలపై అవగాహన, పరిష్కరించడంలో నిబద్ధత కలిగిన సభ్యులు పాలకమండలిలో ఉన్నారని తెలియజేశారు. రాష్ట్రంలోనే తడ మార్కెట్ యార్డ్ అతి త్వరలో ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీసిసిబి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ దువ్వూరు బాలచంద్ర రెడ్డి, సూళ్లూరుపేట మండల ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మద్దాల సోమశేఖర్ రెడ్డి, నాయుడుపేట మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, నాయుడుపేట ఎయంసీ చైర్మన్ తమ్మి రెడ్డి జనార్దన్ రెడ్డి,తడ మండల ఎంపీపీ కొలివి రఘు రెడ్డి, నాయుడుపేట మండలం ఎంపీపీ కురుకొండ ధనలక్ష్మి, ఓజిలి మండల ఎంపీపీ శేఖర్ రెడ్డి,మాజీ ఎయంసీ చైర్మన్ మారం రెడ్డి వెంకట కృష్ణారెడ్డి, మారం రెడ్డి మునీశ్ రెడ్డి, తడ మండల కన్వీనర్ కిలివి ఆర్ముగం,తడ మండల జెసిఎస్ కన్వీనర్ సుందర్ రెడ్డి, తడ జెడ్పీటీసీ హిందూమతి, ఎంపీటీసీ గుణపాఠి జయంతమ్మ, తిరుమూరు రవి రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరు పద్మా మిల్టన్,చిన్ని సత్యనారాయణ, వెంకట కృష్ణారెడ్డి, మాజీ డీసీఎంఎస్ డైరెక్టర్ జెట్టి వేణు యాదవ్, కామిరెడ్డి రాజారెడ్డి, కలికి మాధవరెడ్డి, కౌన్సిలర్లు మీజూరు రామకృష్ణా రెడ్డి, కొండూరు జనార్ధన్, చెన్నారెడ్డి సౌజన్య, విజయలక్ష్మి,ఉమ్మిటి రమ్య, లక్ష్మీదేవి సుశీల,మహేష్, మునస్వామి, వాయులూరు అశ్విని,మునీంద్ర, కడూరు లక్ష్మమమ్మ, జబీన, కో ఆప్షన్ సభ్యులు బాబురావు,అలవల సురేష్, శివాలయం చైర్మన్ సామిరెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు తుపాకుల ప్రసాద్, మల్లి శ్రీనివాసులు, పర్వత రెడ్డి ప్రభాకర్ రెడ్డి, కటకం జయరామయ్య, వట్టూరు కిషోర్ యాదవ్,అల్లూరు రమేష్ రెడ్డి, వాకాడు బాబు రెడ్డి,కృపాకర్ రెడ్డి, బద్దిపూడి మోహన్ రెడ్డి, గిరి రెడ్డి, మావిళ్ళపాటి గోకుల్, రత్న శ్రీ,పిండి పాలెం సర్పంచ్ సుకుమార్, మన్నేముత్తిరి సర్పంచ్ చిన్న రాజా, ఆభాక సర్పంచ్ రంజిత్, కోటపోలురు సర్పంచ్ గోవర్దన్, గోపాలరెడ్డి పాలెం సర్పంచ్ ప్రసాద్,దామనెలూరు సర్పంచ్ వెంకటయ్య, మంగళంపాడు వైస్ ఎంపీపీ వడెం సుధాకర్,పాల మురళి,రమేష్ రెడ్డి,మీరా రెడ్డి, కట్ట మురళి,రోజా రత్నం, రాఘవ, దినేష్ యాదవ్, కర్లపూడి సురేష్, చిలక యుగంధర్, కృష్ణ యాదవ్, హుస్సేన్, అఖిల్,రాకేష్ యాదవ్ వైఎస్సార్సీపీ కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## మంత్రి కాకాని కి ఘన స్వాగతం వైసీపీ నేతలు



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** తడ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి సూళ్లూరుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవానికి విచ్చేసిన వ్యవసాయ శాఖ మాత్యులు కాకాని గోవర్ధన్ రెడ్డికి శుక్రవారం నాయుడుపేట జాతీయ రహదారిపై ఎస్ కె ఎల్ ఎస్ పెట్రోల్ బంక్ సమీపంలో వైసీపీ నేతలు ఘన స్వాగతం పలికిన నెల్లూరు జిల్లా ఎన్డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి , ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి. నాయుడుపేట మున్సిపల్ చైర్మన్ కటకం దీపిక , సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి , రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ పాలూరు దశరథరామిరెడ్డి. పెళ్లకూరు ఎంపీపీ. తిరుపతి జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు ఓట్టూరు కిషోర్ యాదవ్. కౌన్సిలర్ దారా రవి. సంజీవన్న యువసేన పట్టణ అధ్యక్షుడు పొట్లపూడి రాజేష్. వైసిపి కార్యకర్త శాంత కుమార్ తోపాటు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు నాయకులు వైసీపీ అభిమానులు తదితరులు భారీగా పాల్గొని మంత్రికి ఘన స్వాగతం పలికారు.

# అంగన్వాడీల సమ్మెకు సంఘీభావం ప్రకటించిన టిడిపి నాయకులు

**కోట, మేజర్ న్యూస్**మండల కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ముందు అంగనవాడీలు తలపెట్టిన సమ్మెకు మద్దతుగా కోట, వాకాడు , చిట్టమూరు మండలాలకు చెందిన టిడిపి నాయకులు శుక్రవారం సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా కోట మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మద్దాలి సర్వోత్తమ రెడ్డి, చిట్టమూరు మండల టిడిపి అధ్యక్షుడు కిషోర్ నాయుడు మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు, సేవకులు వేతనాల పెంపు, గ్రాడ్యూటీ అమలు కోసం, పిల్లలు ,గర్భిణీలు బాలింతలకు నిధుల పెంపు కోసం గత 19 రోజులగా సమ్మెలో ఉన్న అంగనవాడిలకు టిడిపి తరఫున సంఘీభావం ప్రకటిస్తున్నామన్నారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం అయ్యేంతవరకు అన్ని కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు ,రాజకీయ పార్టీలు ,అంగనవాడీలకు మద్దతు తెలపాలన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ,చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే మీ సమస్యలన్నిటిని పరిష్కరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ నాయకులు కందల బాలకృష్ణ యాదవ్, వెంకన్నపాలెం సర్పంచ్ కో కోర్ల మధు యాదవ్,



కోట బిట్టు 3 ఎంపీటీసీ షేక్ శంషుద్దీన్, టిడిపి ఎస్సీ సెల్ కార్యదర్శి మరి అనిల్, బీసీ నాయకులు గుర్రం అశోక్ కుమార్ ,అంగన్వాడి అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షురాలు పద్మలీల ,విజయమ్మ ,సరోజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 3 న సర్వసభ్య సమావేశం..

## ఎంపీడీఓ నగేష్ కుమారి..

**పొదలకూరు మేజర్ న్యూస్..**జనవరి 3 వ తేది ఉదయం10:30 గంటలకు పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి నగేష్ కుమారి అన్నారు. సమావేశంలో వర్షాకాలం సీజనల్ వ్యాధుల దృష్ట్యా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో వ్యాధి నిరోధక చర్యలపై సమీక్ష, మండలంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష, జగనన్న ఆరోగ్య సురక్ష, ఇతర సాధారణ విషయాలపై చర్చిస్తారని చెప్పారు. కావున అందరూ అధికారులు, పాలకవర్గం వారు పాల్గొనాలని సూచించారు

# ఎంపీడీవో రంగ సుబ్బారాయుడు సస్పెండ్

**సీతారామపురం మేజర్ న్యూస్** సీతారామపురం ఎంపీడీవో ఎం. రంగ సుబ్బారాయుడు సస్పెండ్ అయ్యారు. స్పందన అర్జీలను పరిష్కరించడంలో సరిగా స్పందించకపోవడంతోనే జిల్లా కలెక్టర్ హరి నారాయణ్ ఆయన ను సస్పెండ్ చేసినట్లు అధికారుల ద్వారా తెలిసింది. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలను సైతం ఆయన 9 సచివాలయ పరిధిలో సరిగా నిర్వహించలేక పోయాడని అపవాదు సైతం ఆయనపై ఉంది. ఇటీవల ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాల అమలులో భాగంగా ప్లే గ్రౌండ్ ల మరమ్మతులు, ఆటల మెయింటినెన్స్ నిధులలేమి, ఉన్న సమయంలో ఆయన సెలవుపై వెళ్లడంతో అధికారులు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం



కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎంపీడీవో రంగ సుబ్బారాయుడు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలు వచ్చేసరికి మొహం దాటేశారు దీనికి కేవలం ఆర్థిక పరమైన అంశాలేననీ పలువురు గుసగుసలాడుకుంటున్నారు. ఏది ఏమైనా మండల ఎంపీడీవో సస్పెన్షన్ మండల అధికారుల్లో ఉలిక్కిపాటుకు గురిచేసింది. తర్వాత ఎవరు వంతు వస్తుందోనని అధికారులు బిక్కు బిక్కు మంటున్నారు.

# మండలంలోని పశువులకు గాలికుంటు టీకాలు




**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలంలో జనవరి రెండవ తేదీ నుండి గాలికుంటు టీకాలు వేయబడుతుందని పశు వైద్య శాఖ ఏడి రఘునాథ్ తెలిపారు శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పశువుల్లో వచ్చే గాలికుంటు వ్యాధి తీవ్రవస్థాయిలో ఉంటుందని వ్యాధి లక్షణాలు కనబడక ముందే రైతులు వాక్సినేషన్ వేయించుకోవాలని తెలిపారు మార్చి నెలలో ఉధృతంగా ఉంటుందని ముందు జాగ్రత్తలు భాగంగా ఈ వ్యాక్సిన్ వేయించాలని తెలిపారు ఈ వ్యాధి లక్షణాలు పశువులకు ముందుగా నోటిలో పుండ్లు కాలి గిట్టలు పగిలిపోవడం అధిక ఉష్ణోగ్రతతో నీరసించిపోతాయని తెలిపారు ఈ లక్షణాలు కనిపించిన వెంటనే వసువైద్యాధికారిని సంప్రదించి తగిన సూచనలు తీసుకోవాలన్నారు ఈ వ్యాధి నివారణ చర్యలో భాగంగా జనవరి నెల రెండవ తేదీ నుండి 30వ తేదీ వరకు చాకలికొండ పశువైద్యశాల పరిధిలోగల రైతుల పశు వులు జీవాలకు జాతీయ గాలికుంటు నివారణ ఉచిత టీకాలు అందించబడుతుందని ఆయన తెలిపారు

రెండవ తేదీ చాకలకొండ బీసీ కాలనీ మూడవ తేదీ కాటేపల్లి నాలుగవ తేదీ బుక్కాపురం 5వ తేదీ చాకలకొండ ఎస్సీ కాలనీ ఆరో తేదీ గొల్లవారి పల్లి 8వ తేదీ వన్నూరప్పపాలెం 9 ఆరవేటి పల్లి పదవ తేదీ తక్కెళ్ళపాడు 11న బత్తిన వారి పల్లె పన్నెండు తమిదపాడు 16 ఏ కిస్తీపురం 17 ఇందిరానగర్ 18 పోలినాయుడు పల్లె 19 నల్లారెడ్డి పల్లె 20 చింతలపాలెం 22 జువిగుంటపాలెం 23 జనార్ధన పురం 24 కాటేపల్లి బీసీ కాలనీ 25 చంద్రపడియా 26 మాధవ నగర్ 27 ఊటుకూరు 29 30 కాటేపల్లి ఎస్సీ కాలనీ ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు ఈ వాక్సినేషన్ నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు కావున పశువులు కలిగిన యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు.

## వరి సాగు రైతులకు ఆందోళన అవసరం లేదు

## ఏ డి ఏ ఎన్ రామిరెడ్డి

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలో జలదంకి కలిగిరి కొండాపురం వింజమూరు మండలాలలో ఆర్ఎన్ఆర్ 15-0-48 రకం వరి సాగు చేసిన రైతులు నాటిన నెలకే వెన్ను రావడంతో ఆందోళన చెంది వ్యవసాయాధికారులు దృష్టికి తెచ్చారు ఈ సందర్భంగా ఆయన వరిసాగును పరిశీలించి రైతులతో మాట్లాడారు ఈ రకం వెన్ను రావడానికి ముదురున్నారు నాటిన భూమిలో సత్తువ తప్పుగా ఉన్న ఎక్కువ రోజులు మబ్బులు కమ్మిన చల్లని వాతావరణం ఉన్నా నెలకి వెన్ను వస్తుందని ఈ పరిస్థితిలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు ఈ పరిస్థితుల్లో రైతులు ఎకరాకు ఒక బస్తా యూరియా చల్లి మరల ఒక వారం తరువాత మరో బస్తా యూరియా పోటోస్ 25 కేజీలు కలిపి చల్లినట్లయితే వెన్ను తీసిన కర్రలు తగ్గిపోయి కొత్త పిలకలు వస్తాయని



ఆయన తెలిపారు కనుక రైతులు వ్యవసాయాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సరైన యాజమాన్య పద్ధతులను పాటించి పంటను కాపాడుకోవాలని తెలిపారు

# రైల్వే ప్రయాణికుల ఆందోళన.

**గూడూరు రూరల్. మేజర్ న్యూస్.** కేరళ నుండి విశాఖపట్నం వెళ్ళు స్పెషల్ ట్రైన్ లోని కొన్ని భోగిల్లో ఏసి పనిచేయకపోవడంతో గూడూరు రైల్వే స్టేషన్ వద్ద ప్రయాణికులు ఆందోళన దిగారు. కేరళ నుండి విశాఖపట్నం వెళ్ళు స్పెషల్ ట్రైన్లు గత రాత్రి ఏసీ బోగీలో ఏసీ పనిచేయకపోవడంతో ట్రైన్ సిబ్బంది రేణిగుంట వద్ద ఏసీ నీ రిపేర్ చేయగా కొంచెం సేపే పనిచేసిన ఏసి తిరిగి పనిచేయకపోవడంతో గూడూరు రైల్వే స్టేషన్ వద్దకు రాగానే ప్రయాణికులు ట్రైన్ చైన్ లాగి రైలును నిలిపివేసిన ఆందోళనకు దిగారు .కొందరు రైల్వే సిబ్బంది దురుసుగా సమాధానం చెప్పడం ఏసీ లేకపోతే చచ్చిపోతారా అంటూ ప్రయాణికులతో అనడంతో ప్రయాణికులు తీవ్ర నిరసన చేపట్టారు దీంతో స్పెషల్ ట్రైన్ కొన్ని గంటలుగా గూడూరులోని నిలిచిపోయిఉంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## జెడి ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన మాలకొండ రెడ్డి



**వింజమూరు మేజర్ న్యూస్** సిబిఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ విజయవాడలో నూతనంగా జై భారత్ పార్టీని ఏర్పాటు చేశారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని లోక్సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి విజయవాడలో ఆయన నివాసంలో కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయాలలోకి మేధావులు రాజకీయ పరిణితులు ఆలోచనపరులు రావడం ఎంతో శుభ సమయమని మీలాంటి వ్యక్తులు ప్రస్తుత రాజకీయాల కు ఎంతో అవసరం ఉందని కావున మీ రాజకీయ భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు

# 30 మద్యం సీసాలు స్వాదీనం ..ఓక వ్యక్తి అరెస్టు.

**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.** అక్రమ మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవు అని గూడూరు రూరల్ ఎస్సై మనోజ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ నిబంధలనకు విరుద్ధంగా అక్రమంగా తీసుకొస్తున్న 30 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు గూడూరు రూరల్ ఎస్సై మనోజ్ కుమార్ తెలిపారు. గూడూరు రూరల్ పోలీసు స్టేషన్లో ఆయన విలేకరులత మాట్లాడుతూ గూడూరు పట్టణంలోని చావటపాలెం లో అక్రమ మద్యం బాటిల్స్ ను స్వాదీనం చేసుకున్నారు.రాత్రి 12 గంటల సమయంలో రూరల్ ఎస్ ఐ మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ దాడులునిర్వహించామన్నారు.

సుమారుగా 30 మద్యం బాటిల్స్ స్వాదీనం చేసుకుని ఓక వ్యక్తిని అరెస్టు చేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా 30 మద్యం బాటిళ్లు తీసుకొస్తుండగా వాటిని స్వాధీనం చేసుకుని వారిపై పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.అక్రమంగా మద్యం నిల్వ ఉంచుకున్న అమ్మిన చట్టరిత్య నేరమని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని ఎక్కడైన అక్రమంగా పేకాట నిర్వహించిన, కోడి పందాలు నిర్వహించిన మద్యం విక్రయాలు జరిగితే తమకు



సమాచారం ఇవ్వాలని వారిపేర్లనుగోప్యంగాఉంచుతామని గూడూరు రూరల్ ఎస్సై మనోజ్ కుమార్ సూచించారు.

# అంగన్వాడిల సమస్యలను వెంటనే పరిష్కరించాలి: గణపర్తి కిషోర్ నాయుడు.

## కోట ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద నిరసన తెలుపుతున్న అంగన్వాడీలకు తెదేపా సంఘీభావం.



**చిట్టమూరు మేజర్ న్యూస్**రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలపై సానుకూలంగా స్పందించి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని తెలుగుదేశం పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు డిమాండ్ చేశారు.కోటలో నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్వాడీలకు తెలుగుదేశం పార్టీ చిట్టమూరు మండలం తరఫున శుక్రవారం సంఘీభావం ప్రకటించి,సమ్మెలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలు చేస్తున్న న్యాయమైన డిమాండ్లు పరిష్కారం కావాలని వారు చేసే పోరాటానికి ఎల్లవేళలా సహాయ, సహకారాలు అందిస్తామన్నారు.ముఖ్యమంత్రి పదవికి 30 సంవత్సరాలు భద్రత కావాలని కోరుకునే జగన్మోహన్ రెడ్డి న్యాయమైన సమస్యల పరిష్కారానికి,అంగన్వాడీలకు భద్రత కల్పించకపోవడం అన్యాయమన్నారు.అంగన్వాడీల ప్రాణాలు పోతున్నా పట్టించుకోని ప్రభుత్వం,18 రోజులుగా సమ్మె కొనసాగిస్తున్నా సమస్యలను పరిష్కరించకపోవడం దారుణమన్నారు.నాడు నాఅక్కలు,నా చెల్లెమ్మలు అన్నాడు. నడిరోడ్డు మీద పడేశాడు.తెలంగాణ కంటే ఎక్కువ జీతాలు ఇస్తానని,మాట తప్పను,మడమ తిప్పనన్న జగన్ రెడ్డి అంగన్వాడీల హమీలను గాలికి వదిలి అంగన్వాడీల తాళాలు పగులుగొట్టే నీచ సంస్కృతికి దిగజారడం జగన్మోహన్ రెడ్డి నిరంకుశ పాలనకు నిదర్శనమని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అంగన్వాడీలకు న్యాయం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు పలువురు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్లు వితరణ.

## సర్పంచ్ ఆలపాక చేతుల మీదగా అందజేత.



**ముత్తుకూరు డిసెంబర్ 29( మేజర్ న్యూస్)** సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పామాయిల్ ఫ్యాక్టరీ యాజమాన్యం పంటపాలెం గ్రామంలోని రాష్ట్ర ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు రెండు కంప్యూటర్లు బహుకరించింది. శుక్రవారం స్థానిక సర్పంచ్ ఆలపాక శ్రీనివాసులు అధ్యక్షతన స్కూల్ ప్రాంగణంలో సమావేశం ఏర్పాటు చేసి సుమారు 50 వేల రూపాయలు విలువ కలిగిన కంప్యూటర్ల సామాగ్రిని సర్పంచ్ చేతుల మీదుగా స్కూలు ఉపాధ్యాయులకు అందజేశారు. గ్రామ ఉపసర్పంచ్ తిన్నెల పూడి బ్రహ్మానందం, ఎంపీటీసీ సభ్యులు విజయ్ కుమార్ రెడ్డి, ఫ్యాక్టరీ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆలపాక మాట్లాడారు. సామాజిక సేవ కార్యక్రమాలు చేయాల్సిన బాధ్యత పరిశ్రమల యాజమాన్యాలపై ఉందన్నారు. అదే విధంగా ఈ స్కూల్ నందు మరో అదనపు పాఠశాల భవనాన్ని నిర్మించి సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామని సర్పంచ్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## నేడు ముత్తుకూరుకు రాష్ట్ర మంత్రి కాకాణి రాక.

**ముత్తుకూరు, డిసెంబర్ 29 (మేజర్ న్యూస్)** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి శనివారం సాయంత్రం నాలుగు గంటలకు ముత్తుకూరు మండల కేంద్రానికి విచ్చేస్తున్నట్లు మంత్రి క్యాంప్ కార్యాలయం శుక్రవారం తెలిపింది. పార్టీ కార్యకలాపాలపై మంత్రి విచ్చేస్తున్నట్లు పేర్కొంది. ఎక్కువమంది యువత వైకాపా తీర్థం పుచ్చుకుంటారని తెలియజేసింది. మండలంలోని నాయకులు కార్యకర్తలు విచ్చేయాలని పేర్కొంది

## గొబ్బెమ్మ ను ప్రతిష్టించి అంగన్వాడీల నిరసన.

**నాయుడుపేట (మేజర్ న్యూస్):** నాయుడుపేట ఐసిడిఎస్ కార్యాలయం వద్ద 18వ రోజుకు చేరిన సమ్మె నిరసన కార్యక్రమం సందర్భంగా గొబ్బెమ్మను పెట్టి పాటలు పాడుతూ అంగన్వాడీలు నిరసన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు శివ కవి ముకుంద, అంగనవాడి ప్రాజెక్టు కార్యదర్శి యన్.శ్యామలమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు మరియు హెల్పర్లు పండగ నెల పెట్టినప్పుడు నుండి ఇళ్ళ ముందు గొబ్బెమ్మల పెట్టి సంబరాలు చేసుకోవాల్సింది పోయి జగనన్న పుణ్యమా అంటూ పండగ సంబరాలు కూడా జరుపుకునే పరిస్థితిలో లేకుండా రోడ్డున పడ్డారని, న్యాయ సమ్మతమైన కోర్కెల సాధన కోసం నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలు ప్రారంభించి 18 రోజులు పూర్తి అయ్యాయని, అంగనవాడి కార్యకర్తల న్యాయమైన కోర్కెల సాధన కొరకు రోడ్లమీద ఉండాల్సిన పరిస్థితి కలిగిందని, ఇల్లు వదిలి శిబిరంలో కూర్చోవాల్సిన పరిస్థితి ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆవేదన వెలబుచ్చారు. కనీస వేతనం 26,000 గ్రాడిటి ఏర్పాటు చేయకుండా కాలయాపన చేస్తున్నారని మహిళల ను ఈ విధంగా ఇబ్బందులకు గురి చేయడం మంచి పరిణామం కాదని, ఇప్పటికైనా మహిళల బాధలను ఆలోచించి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీ ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో అంగన్వాడీల గోడు ఆయనకు తగలక తప్పదని వారు ఆక్రోషం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి నాయకులు నాగమ్మ, వాణి, సంధ్య కళావతి, వి. శ్యామల మరి కొంతమంది పాల్గొన్నారు.

## కావలిలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు.



**కావలి మేజర్ న్యూస్:** కావలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు నాలుగోవ రోజుకు చేరుకున్నాయి. మొదటగా అంగన్వాడీ వర్కర్ వనిజమ్మకు దీక్ష శిబిరం వద్ద సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు మరియు హెల్పర్లు చెవిలో పూలు పెట్టుకొని వినూత్న నిరసన తెలిపారు. ఈ దీక్షా శిబిరంలో ఆ సంఘం గౌరవాధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య, సిఐటియు నాయకులు కే నరహరి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తుమ్మల వెంకయ్య, యూటీఎఫ్ నాయకురాలు బి శ్రీదేవి, పాల్గొని మాట్లాడుతూ అంగనవాడీలు చేపట్టిన సమ్మె 17వ రోజుకు చేరిందని 17 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తుంటే అంగన్వాడీలు మహిళలు రోడ్లెక్కి ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం స్పందించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా చర్చలు పేరుతో కాలయాపన చేయడం ప్రభుత్వానికి తగదని వారి డిమాండ్లు పరిష్కరించకపోవడం ఆశ్చర్యకరమైన విషయమని అన్నారు. ముఖ్యమంత్రి కి ప్రజల ఆందోళన చేస్తుంటే చీమకుట్టిన స్పందన కూడా కనిపించకపోవడం చాలా అన్యాయమని ఓట్లు కొరకు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వేరు దాటిన దాకా మల్లన్న అని దాటిన తరువాత బోడి మల్లన్న అన్న చందాగా ఉన్నదని ముఖ్యమంత్రి స్పందించకుంటే నాలుగు నెలలు తరువాత అంగనవాడి అక్క చెల్లెల్లు స్పందిస్తారని ఇంటికి పంపక తప్పదని తెలంగాణలో కెసిఆర్ కి పట్టిన పరిస్థితి మన ముఖ్యమంత్రి కూడా పడుతుందని వెంటనే స్పందించి అంగనవాడి ఆయాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పరిష్కారించకపోతే రోజు రోజుకు ఉద్యమం ఉధృతం అవుతుందని పోరాడి సాధించుకుంటారని హెచ్చరించారు. అంగన్వాడీ వర్కర్ వనిజమ్మ మృతికి ప్రభుత్వం వారి కుటుంబానికి 10 లక్షల ఎక్సగ్రేషియా వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ దీక్షలో పాల్గొన్న వారు పి. మజున, డి రాజేశ్వరి, ఎం శ్రావణి, ఎం కళ్యాణి, ఐ సులోచన, వి. రాజ్ కుమారి, ఎన్. చెన్నమ్మ, ఎం. మాధవి, ఐ లక్ష్మి, కే. కవిత, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అరకు రామమ్మ సుభాషిణి మరియు అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 512 ను వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలి. కావలి బార్ అసోసియేషన్.




**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో గత కొద్ది రోజుల నుండి ప్రభుత్వం కొత్తగా జీవో నెంబర్ 512 తీసుకొచ్చింది. అలాగే ఏపీ ల్యాండ్ టైటిల్ యాక్ట్ 27ను కూడా రద్దు చేయాలని గత నెల రోజుల నుంచి కోర్టు విధులు బహిష్కరిస్తూ, న్యాయవాదులు తమ నిరసనను వ్యక్తపరుస్తున్నారు. అదేవిధంగా బలహీన వర్గాల ప్రజలకు పూర్తిగా అన్యాయం జరుగుతుందని రిలే నిరాహార దీక్ష చేస్తున్న న్యాయవాదులు మాట్లాడారు. కాబట్టి ఈ యాక్టును ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసేంతవరకు ఈ రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని తెలిపారు. గురువారం రిలే నిరాహార దీక్షలో బార్ అసోసియేషన్ సెక్రెటరీ ఎం జె ప్రకాష్ న్యాయవాదులు జి రాజేంద్రప్రసాద్, జగన్మోహన్రావు, మల్లికార్జున, సాయిప్రసాద్, సిహెచ్ సునీల్ బాబు, సిహెచ్ రమేష్, రాజేంద్రప్రసాద్, పి.ఎస్. మూర్తి, అభిషేక్, రమణారెడ్డి రాఘవ, ఇంతియాజ్, సూర్య, శ్రీకాంత్, కొండయ్య, వి పరమేశ్వర్, మరియు యువ న్యాయవాదులు పాల్గొన్నారు.

## వైయస్సార్ క్రాంతి పదం నియోజకవర్గ స్థాయి సమావేశం

**కోట,**



**మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని వైయస్సార్ క్రాంతి పదం కార్యాలయంలో ఏరియా కోఆర్డినేటర్ చంద్రబాబు ఆధ్వర్యంలో శుక్రవారం నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కోట ,వాకాడు, చిట్టమూరు ,చిల్లకూరు, గూడూరు మండలాలకు చెందిన ఏపీఎంలు , సిసీ లు పాల్గొన్నారు. స్త్రీ నిధి కి సంబంధించిన రికవరీలు ,ఆసరాకు సంబంధించిన పలు అంశాలను ఈ రివ్యూ లోచర్చించారు. ఈ సమావేశంలో ఏరియా కోఆర్డినేటర్ చంద్రబాబు,ఏపిఎం రత్నయ్య, సీసీలు భాస్కర్, శంకరయ్య, ప్రసాద్ ,కృష్ణమ్మ ఐదు మండలాల ఏపీఎంలు సీసీలు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి. నిబంధనలు ఉల్లంఘిస్తే కట్టిన చర్యలు తప్పవు. బిట్రగుంట ఎస్సై కే శేఖర్ బాబు.

**బోగోలు మేజర్ న్యూస్:-**మండల ప్రజలందరూ నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెడుతూ, అనుమతి మేరకు మాత్రమే వేడుకలు చేసుకోవాలని ఎస్సై శేఖర్ బాబు తెలిపారు. ఈ నెల 31 రాత్రి 10 గంటల నుంచి అర్ధరాత్రి 12గంటలు వరకు మాత్రమే సంబరాలు చేసుకునేందుకు అనుమతి ఉందని స్పష్టం చేశారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిర్వాహకులు లౌడ్‌స్పీకర్లు, మ్యూజిక్ సిస్టమ్ వినియోగించేందుకు విధిగా సంబంధిత పోలీస్ అధికారుల ముందస్తు అనుమతి తీసుకోవాలని తెలిపారు. . ముఖ్యంగా మద్యం సేవించి మితిమిరిన వేగంతో వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండల పరిధిలో వాహనాలు తనిఖీ చేస్తామని తెలిపారు. రాత్రి 12 తర్వాత ఎవరూ కూడా రోడ్లపై కనబడరాదని ఆదేశించారు.

# సర్వేపల్లిలో కాకాణికి త్వరలోనే శుభం కార్డు

**ఓడిపోయి ఇంట్లో కూర్చున్నా వదిలిపెట్టను. దోపిడీ చేసిన ప్రతి రూపాయి కక్కిస్తా**

**నేను సైదాపురంపోయి అక్రమ మైనింగ్ ఆపలేదంట..మంత్రిగా ఆయన ఆపకుండా గాడిదలు కాస్తున్నాడా**

**తోటపల్లి గూడూరు మండలం పేదూరులో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం సందర్భంగా మీడియాతో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** తెలుగుదేశం - జనసేన ఆధ్వర్యంలో కార్యకర్తలు నరుకూరు సెంటర్ నుండి పేదూరు వరకు బైక్ ర్యాలీ ద్వారా సోమిరెడ్డికి ఘన స్వాగతం పలికారు .పేదూరులో పర్యటించిన సందర్భంగా ఏ వీధిలో చూసినా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో నేను చేసిన అభివృద్ధే కనిపిస్తోంది.పేదూరు నుంచి చింతోపు లింక్ రోడ్డు అయినా, పేదూరు మీదుగా కాకుపల్లి రోడ్డు అయినా, ఇలా ఏ రోడ్డు అయినా మేం చేసినవే.కాకాణి చేసిందేమైనా ఉందంటే వైసీపీ అధికారంలోకి రాగానే చెరువులను ధ్వంసం చేయడం. మట్టి, గ్రావెల్ ను అమ్ముకోవడం, ఇప్పుడు తెల్లరాయి తవ్వుకోవడం పొదలకూరు మండలం వరదాపురంలో 2 మైన్లలో దోచుకున్న వందల కోట్లు చాలక మరుపూరులోని క్వారీపై పడ్డాడు సైదాపురంకి నేను పోయి అక్రమ మైనింగ్ ఆపలేదని నోటికొచ్చినట్టు కూస్తున్నాడు మంత్రిగా కాకాణి గోవర్ధన్ రెడ్డి ఏం చేస్తున్నాడు. ఆయనకు సిగ్గుంటే పొదలకూరు మండలంలో జరుగుతున్నది అక్రమ మైనింగ్ కాదని స్టేట్మెంట్ ఇవ్వమనండినేను సైదాపురంలో 14 మంది బ్రోకర్లను పెడితే మంత్రిగా నువ్వేం చేస్తున్నావ్. గాడిదలు కాస్తున్నావాఅక్రమ మైనింగ్ తో ఓ వైపు వందల కోట్లు దోచుకుంటూ మరోవైపు గిరిజనుల వద్ద ఇంటి నిర్మాణం పేరుతో రూ.60 వేలు చొప్పున వసూళ్లకు తెరలేపాడు .ఒక్క పొదలకూరు మండలంలోనే నెలకు రూ.300 కోట్లు దోచుకుంటున్నాడు. ఇక చిల్లకూరు మండలంలో సిలికాకు, సైదాపురంలో క్వార్ట్జ్ దోపిడీకి లెక్కేలేదు బినామీల పేరుతో కాకాణి చేసిన భారీ భూకుంభకోణాన్ని వెలుగులోకి తెచ్చి, ఆ దోపిడీ బండారాన్ని కూడా బయటపెడుతా.సర్వేపల్లిలో 5300 ఎకరాలు పేదలకు పంపిణీ చేస్తున్నానని ప్రకటించాడు. 3200 ఎకరాలకు లెక్కలు చూపాడు. మిగిలిన 2 వేల ఎకరాలు ఏమైపోయాయి.కాకాణికి నిజాయతీ ఉంటే ఆ రెండు వేల ఎకరాలను ఎవరికి పంపిణీ చేశారో వివరాలు బయటపెట్టాలి.

ఆయన పుటకే కుంభకోణాలమయం. నిద్ర లేచి దోపిడీల్లో మునిగితేలుతూ తిరిగి నన్ను తిట్టడానికి సిగ్గుందా.కాకాణి గోవర్ధన్ రెడ్డికి దమ్ముంటే నాపై ఆరోపణలు చేయడం కాదు. వాటిని నిరూపించి కేసులు పెట్టుకోమనండి .చెరువుల్లో మట్టి ఎత్తేసేవాళ్లు, ఎంపెడా లోన్లను కాజేసినోళ్లతో నన్ను నోటికొచ్చినట్టు మాట్లాడిస్తావా.సర్వేపల్లిలో జరుగుతున్న ఘోరాలన్నింటిని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు. త్వరలోనే నీకు శుభం కార్డు వేస్తున్నారు.ఓడిపోయి ఇంట్లో కూర్చున్న తర్వాత కూడా నువ్వు చేసిన దోపిడీని ఉపేక్షించే ప్రసక్తే లేదు .వాటాలు వేసుకుని అక్రమ మైనింగ్ తో ప్రజల సొత్తు వందలకోట్లు దోచేస్తున్న నీతో పాటు నీకు సహకరిస్తున్న అధికారులందరినీ కోర్టు మెట్లు ఎక్కిస్తావరద సహాయంతో కూడా కాకాణి నీ చేతి వాటం చూపిస్తున్నావు కదయ్యా . 2015 లో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నేను %వీ.ా.జ% గా ఉన్నా , అప్పుడు ఇలాగే వరదలు వచ్చి ప్రజలు ఇబ్బంది పడుతుంటే, జిల్లా అంతటా కులమతాలకు అతీతంగా 4000 నగదు,20 కేజీలు బియ్యం పంపిణీ చేసాము. ఇప్పుడు పెరిగిన ధరల ప్రకారం 1000 వేలు నగదు,40 కేజీల బియ్యం పంపిణీ చేయాలి. ఇది చేయకపోగా మునపటి 4000/- కూడా తగ్గించి 2500 ఇస్తున్నారు,అంటే కాక తెల్ల రేషన్ కార్డు లో ఒక్కరు ఉంటే 1000/-లు, ఇద్దరు ఉంటే 2000/- లు,ఆ పైన ఉంటే 2500/- రూపాయలు అంట ఇది నీ బతుకు కాకాణి.కొలిదిబ్బ గిరిజన కాలనీలో ఉన్న 200 కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేసిన సోమిరెడ్డి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి రావూరి రాధా కృష్ణమ నాయుడు,మండల పార్టీ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి, సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, సోమిరెడ్డి రేవంత్ రెడ్డి, కోడూరు శ్రీనివాసులు రెడ్డి, ముత్యాల శ్రీనివాసులు, రఘుబాబు,గూడూరు నారాయణ, శ్రీహరి, పంది రాధా కృష్ణ, గండవరపు సోమశేఖర్ రెడ్డి, నిమ్మల రమేష్,శేఖర్, మండల తెలుగు మహిళ ఉప అధ్యక్షురాలు సుస్మిత రెడ్డి, రాధాకృష్ణ, బద్వేలి రాజేష్, నవీన్, సంగారి శ్రీనివాసులు, కుడుముల రవి, ఆలపాక విజయ్, రాజా,అన్నం హరికృష్ణ, జనసేన మండల అధ్యక్షులు సందీప్, కాళ్తిరెడ్డి శ్రీను, శరత్ బాబు,నడమల రవి, సతీష్, అన్నం నవీన్, జయసుధ,వినోద్ మండల, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 34వ దివ్యాంగుల దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి ఆదిలక్ష్మి.



**ఖ కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రపంచ 34వ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి నియోజకవర్గం శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి హాజరయ్యారు. అనంతరం దివ్యాంగుల నాయకులు ఆదిలక్ష్మికి పుష్పగుచ్చాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే సతీమణి ఆదిలక్ష్మి మాట్లాడుతూ, దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దివ్యాంగుల నాయకులు అభినందించారు. అనంతరం మానసిక ఉల్లాసానికి కూడా క్రీడలు ఎంతో అవసరమని ప్రతి ఒక్కరు కూడా తమలో ఉండే నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు ఇది ఒక మంచి కార్యక్రమాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ వైసిపి అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి జడ్పిటిసి మరియు సీనియర్ నాయకులు జంపాని రాఘవులు వైసిపి నాయకులు కార్యకర్తలు దివ్యాంగులు పాల్గొన్నారు

## గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన భాష్యం స్కూల్ విద్యార్థిని.





**నెల్లూరు మేజర్ న్యూస్** నెల్లూరు కలకై రిణికి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కూచిపూడి నాట్య కళాకారుల నృత్య ప్రదర్శన గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు నమోదులో నెల్లూరు కళాకారి చిన్నారి భోగిరెడ్డి ధానికారెడ్డి చోటు దక్కించుకుంది. గిన్నిస్ రికార్డులో చోటు సాధించడమే లక్ష్యం గా భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 24న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో అత్యంత భారీ స్థాయిలో 7200 మంది కళాకారులచే కూచిపూడి నృత్య మహా ప్రదర్శన నిర్వహించారు. నెల్లూరు భాష్యం స్కూల్లో చదువు తున్న 5వ తరగతి విద్యార్థిని బి ధానిక రెడ్డి,శ్రీ మేధా నృత్య అకాడమీ ప్రసన్న వద్ద కూచిపూడి శిక్షణ పొందారు. భారత్ ఆర్ట్ అకాడమీ పిలుపు మేరకు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు కోసం చేపట్టిన నృత్య మహా ప్రదర్శనలో పాల్గొని తమ ప్రతిభా పాటవాలను చాటి రికార్డులో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమానికి మం త్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. ఈ మహా ప్రదర్శనకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో బి ధానిక రెడ్డి కి చోటు కల్పిస్తున్నట్లు ప్రతినిధులు వెల్లడిం చారు. ఉత్తమ ప్రతిభతో రికార్డులో చోటు దక్కించు కున్న విద్యార్థిని భాష్యం అధినేత రామకృష్ణ , జెడ్ . ఈ ఓ.లక్ష్మణ్ రావు , ప్రిన్సిపాల్ వై ఉదయ్ కుమార్ , ప్రధానోపాధ్యాయురాలు సుగ్నిజ ప్రత్యే కంగా అభినందించారు.

## కావలి టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ గా మన్నవ తేజ్ బాబు.



**కావలి మేజర్ న్యూస్** :కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు నెల్లూరు జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు అలాగే జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పెద్ద కుమారుడు మన్నవ తేజ్ బాబు ఎన్నారై తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గం కోఆర్డినేటర్ గా నియమితులయ్యారు. ఈ నియామకాన్ని ఎన్నారై తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ అమెరికా కోఆర్డినేటర్ జయరాంకోటి నియామక పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా మన్నవ తేజ్ బాబుకి వివిధ రకాలైన బాధ్యతలు అప్పగించారు. ఎన్నారై కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ గా నియమితులైన మన్నవ తేజబాబుకి కావలి నియోజకవర్గం ప్రజలు మన్నవ అభిమానులు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా అమెరికాలో ఉంటున్న తెలుగు ఐటీ ఉద్యోగులు కూడా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు